Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org

# మాతృ సేవే మాధవ సేవ!

తల్లికి పుణ్యక్షేత్రాల దర్శనం చేయిస్తున్న తనయుడు

ఇప్పటికే 36 వేల కి.మీ. పర్యటన



భద్రాచలం, న్యూస్‌టుడే: రక్తాన్ని పంచి జన్మనిచ్చిన తల్లికి పుణ్యక్షేత్రాలు చూపించేందుకు కదిలాడు తనయుడు. తన ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి తల్లిని స్కూటర్ మీద పుణ్యక్షేత్రాలు తిప్పుతున్నారు. ఆదివారం భద్రాచలం పుణ్యక్షేత్రానికి వచ్చిన వీరు దైవదర్శనం చేసుకున్నారు. కర్నాటకలోని మైసూర్‌కు చెందిన దక్షిణమూర్తి అటవీ శాఖలో అధికారిగా పని చేసేవారు. ఈయన సతీమణి చూడా రత్నం గృహిణి. నాలుగేళ్ల కిందట దక్షిణమూర్తి చనిపోవడంతో ఒక్కగానొక్క కుమారుడు కృష్ణకుమార్ ఇంటి బాధ్యతలను తీసుకున్నారు. కృష్ణకుమార్ ఓ ప్రముఖ కార్పొరేట్ సంస్థలో టీమ్‌కు నాయకత్వం వహించేవారు. తన తల్లికి పుణ్యక్షేత్రాలు చూడాలని ఉందని తెలుసుకున్న ఇతను దేశంలోని పుణ్యక్షేత్రాలతో పాటు ముఖ్య పట్టణాలను తల్లికి చూపించాలని నిర్ణయించుకున్నారు. మైసూర్‌లో 2018 జనవరి 16న మాతృ సేవా సంకల్ప యాత్రకు శ్రీకారం చుట్టారు. తల్లికి దేశాన్ని చూపించాలని ఈ యాత్రకు కొద్ది రోజుల ముందే చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేశారు. తెలుగు, తమిళం, హిందీ, ఇంగ్లీష్, కన్నడ భాషల్లో ప్రావీణ్యం ఉన్న కృష్ణకుమార్ తన తండ్రి పాత స్కూటర్ మీద యాత్ర చేపట్టారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, గోవా, కేరళ, మహారాష్ట్ర, పుదుచ్చేరి వంటి రాష్ట్రాలలో గడిచిన 15 నెలల్లో దాదాపు 36 వేల కి.మీ దూరం ప్రయాణం చేసినట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు రూ.3 లక్షలు ఖర్చు అయిందన్నారు. మరో రెండు నెలల్లో మైసూర్‌కు చేరుకుని యాత్రకు ముగించనున్నట్లు తెలిపారు. ఆదివారం భద్రాచలం చేరుకుని దైవ దర్శనం చేసుకున్నారు. జీయర్ మఠంలో అహోబిల రామానుజ జీయర్‌స్వామి నేతృత్వంలో చేస్తున్న పూజల్లో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా తల్లీ కొడుకులను మఠం నిర్వాహకుడు గట్టు వెంకటాచార్య అభినందించారు.

Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org